way2news
#IndiaReadsWay2News

29th December

# మహిళా లోకం

EVERY WEDNESDAY



అలుపెరుగని మహిళలు.. స్వాతంత్ర్యం
కోసం పోరాడిన వీర యోధులు

SWIPE LEFT



# రాణి అబ్బక్క

చౌటా రాజవంశానికి చెందిన రాణి అబ్బక్క.. మంగళూరు సమీపంలోని ఉల్లాల్ అనే చిన్న తీరప్రాంత పట్టణాన్ని పాలించింది. ఆమె పాలనలో ఈ పట్టణాన్ని పోర్చుగీస్ దక్కించుకుని ఓడరేవుగా ఉపయోగించాలనుకున్నారు.


కానీ, రాణి అబ్బక్క ప్రతిఘటించింది. పోర్చుగీసు సైన్యంపై అసామాన్య పోరాటం చేసింది. 'రాణి అభయ' అనే పేరు పొందింది.

# మాతా భాగ్ కౌర్

మాయి భాగో ఒక గొప్ప పోరాట యోధురాలు. 1705లో జరిగిన ముక్త్‌సర్ యుద్ధంలో 10వేల మందితో బలంగా ఉన్న మొఘల్ సైన్యాలకు వ్యతిరేకంగా పోరాడి.. 40 మంది సిక్కు యోధుల బృందానికి నాయకత్వం వహించి చరిత్రకెక్కింది.

గురుగోవింద్ సింగ్ మహారాష్ట్ర విడిచి వెళ్తున్న సమయంలో అంగరక్షకురాలిగా ఆమె పనిచేసింది.





# మాతంగిని హజ్రా

మాతంగిని హజ్రాను 'గాంధీ బరి' గా పిలుస్తారు. క్విట్ ఇండియా ఉద్యమం, సహాయ నిరాకరణ ఉద్యమంలో ఆమె పాల్గొంది.

ఓ ఊరేగింపులో.. ఆమెను 3 సార్లు కాల్చినా.. ఆ తర్వాత కూడా భారత మువ్వన్నెల జెండాతో ముందుకు సాగి స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించింది.

# కనకలత బారువా

కనకలత బారువాను 'బీర్బలా' గా పిలుస్తారు. 1942లో బరంగబారిలో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో ఆమె ప్రముఖ పాత్ర పోషించింది. త్రివర్ణ పతాకంతో నాడు మహిళా వలంటీర్లను ముందుండి నడిపించింది.

ఆమెను 18 సంవత్సరాల వయస్సులో బ్రిటిష్ పోలీసులు కాల్చి చంపారు. ఈ యోధురాలు దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసింది.





# మూలమతి

మూలమతి బ్రిటీష్ రాజ్యంలో ఉరితీయబడిన స్వాతంత్ర్య సమరయోధుడు రామ్ ప్రసాద్ బిస్మిల్ మాతృమూర్తి.

రామ్ ప్రసాద్ బిస్మిల్ మరణానంతరం ఒక బహిరంగ సభలో మూలమతి చేసిన సాహసోపేతమైన పని.. ఆమె దేశభక్తిని చాటి చెప్పింది. మొదటి కుమారుడు మరణించిన బాధలో.. ఆమె మరొక కొడుకు చేయి పైకెత్తి సభాముఖంగా స్వాతంత్ర్య ఉద్యమానికి అందించింది.

# కేలాడి చెన్నమ్మ

చెన్నమ్మ... కేలాడి (కర్ణాటక) రాజు సోమశేఖర నాయక్‌ను వివాహం చేసుకున్న తరువాత రాణి అయ్యింది. ఆమె యుద్ధంలో ధైర్యంగా పోరాడి మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యాన్ని ఓడించింది.

యుద్ధం ముగిశాక  కేలాడి మరియు మొఘలుల మధ్య ఒక ఒప్పందం కుదిరింది. అందులో భాగంగా కేలాడికి ప్రత్యేక రాజ్యంగా గుర్తింపు తీసుకొచ్చింది.





# అరుణా అసఫ్ అలీ

అరుణా అసఫ్ అలీ క్విట్ ఇండియా ఉద్యమంలో
కీలకంగా వ్యవహరించింది. ఈ సమయంలో
బొంబాయిలోని గోవాలియా ట్యాంక్ మైదాన్‌లో భారత
జాతీయ కాంగ్రెస్ జెండాను ఎగురవేసినందుకు స్వాతంత్ర్య
ఉద్యమంలో 'ది గ్రాండ్ ఓల్డ్ లేడీ'గా ప్రసిద్ధి చెందింది.

ఆమె ఉప్పు సత్యాగ్రహ ఉద్యమం, పలు నిరసన
ప్రదర్శనలలో పాల్గొని జైలు పాలైంది.

# వేలు నాచ్చియార్

శివగంగ రాజ్యానికి చెందిన రాణి వేలు నాచియార్.. దేశంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన మొదటి రాణిగా పేరొందింది.

బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి తిరుగుబాటును సిపాయిల తిరుగుబాటును భావిస్తారు. అంతకుముందే తమిళనాడులో బ్రిటిష్ పాలనను వ్యతిరేకించిన మొదటి విప్లవ యోధురాలు వేలు నాచ్చియార్.



way2news
#IndiaReadsWay2News

# Liked our content

Share it with your loved ones

# 5,00,00,000

చేరుకోవడానికి ఇతర తెలుగు వార్తాపత్రికల కంటే పెద్దది

Download now

Download on the App Store

Download on Google play